Enter the Registered Number

Series వర్గము (A)

# GS/M/TOBAF/500

## 2026

**Paper – I**

**General Studies & Mental Ability**

(English & Telugu Versions)

Question Booklet Sl. No.

1029841

Time : 100 Minutes
సమయము : 100 నిమిషములు

Max. Marks : 100
మొత్తం మార్కులు : 100

**నిర్దేశములు (Instructions in English – Next Page)**

1. ప్రశ్న పత్రములో **100** ప్రశ్నలున్నవి, ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించబడినది. ప్రతి తప్పు సమాధానానికి 1/3 మార్కు తగ్గించడం జరుగుతుంది.

2. ప్రశ్న పత్రం ఇంగ్లీషులో తయారుచేయబడి తెలుగు భాషలోకి అనువదించబడింది. సమాధాన పత్రం మదింపు **చేయునపుడు ఇంగ్లీషు ప్రశ్న పత్రం ప్రామాణికముగా తీసుకొనబడును.**

3. ప్రశ్న పత్రములో అన్ని ప్రశ్నలు ముద్రింపబడినవో లేవో చూసుకొనవలెను. ప్రశ్న పత్రములో గాని, OMR సమాధాన పత్రములో గాని ఏదైనా లోపమున్నచో దాని స్థానములో వేరొకదానిని వెంటనే తీసుకొనవలెను. OMR సమాధాన పత్రములో రెండు కాపీలు కలవు. వాటిని విడదీయరాదు. మొదటి కాపీలో పెట్టిన గుర్తులు రెండవ కాపీలో కూడా వస్తాయి. మొదటి కాపీ (ఒరిజినల్) మూల్యాంకనం కోసం పంపబడును మరియు రెండవ కాపీని (నకలు) అభ్యర్థి తీసుకెళ్ళవచ్చు.

4. మీ యొక్క Registered Number ప్రశ్న పత్రము పై భాగములో వ్రాయవలెను. మొదటి పేజీ కుడివైపు పై మూలలో ప్రశ్న పత్రము యొక్క వర్గము (A) అని గాని (B) అని గాని (C) అని గాని (D) అని గాని ముద్రించబడినది. OMR సమాధాన పత్రము ఒకటవ (Side-1) కుడివైపు పై భాగములో పార్ట్ C నందు ప్రశ్నపత్రము యొక్క వర్గము (A) (B) (C) (D) లు ముద్రించబడినవి. **మీ ప్రశ్న పత్రము యొక్క వర్గమును, సమాధాన పత్రములోని సరియగు వృత్తమును బ్లూ/బ్లాక్ బాల్పాయింట్ పెన్నుతో రుద్ది నింపవలెను. జెల్ పెన్నులు/పెన్సిల్స్ ఉపయోగించకూడదు.**

**OMR సమాధాన పత్రంలో ప్రశ్న పత్రము యొక్క వర్గమును నింపు విధానము :**

ఉదా : మీ ప్రశ్న పత్రము యొక్క వర్గము **A** అయినచో, ఈ క్రింద చూపిన విధంగా నింపవలెను.

● (B) (C) (D)

**మీ ప్రశ్న పత్రము యొక్క వర్గమును (Series), సమాధాన పత్రము ఒకటవ వైపున పార్ట్ C లో బ్లూ/బ్లాక్ బాల్పాయింట్ పెన్నుతో రుద్దకపోయినా లేక ప్రశ్న పత్ర వర్గము ఖచ్చితముగా తెలుసుకొనుటకు వీలు లేకుండా ఉన్నా, మీకు ఎటువంటి నోటీసు జారీ చేయకుండానే మీ సమాధాన పత్రము పరిగణించబడదు (Invalidated). దీనికి ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు.**

5. పర్యవేక్షకుని (Invigilator) యొక్క సంతకం, OMR సమాధాన పత్రం పై భాగములో నిర్దేశించిన స్థలములో పొందవలెను. సదరు పర్యవేక్షకుని సంతకం OMR సమాధాన పత్రంలో లేకపోయినచో అది **పరిగణించబడదు.**

6. ప్రతి ప్రశ్నకు నాలుగు సమాధానములు ఇవ్వబడినవి. అందులో సరియగు సమాధానము ఎన్నుకొని, దానిని OMR సమాధాన పత్రంలో కేటాయించబడిన వృత్తములలో ఒక వృత్తమును పూర్తిగా రుద్ది నింపవలెను. ఒకదానికన్నా ఎక్కువ వృత్తములను నింపినచో, ఆ సమాధానము **పరిగణించబడదు.** వృత్తమును పూర్తిగా రుద్ది నింపుటకు బ్లూ/బ్లాక్ బాల్పాయింట్ పెన్ను వాడవలెను. అనవసరపు మరకలు లేదా గుర్తులు పెట్టరాదు. OMR సమాధాన పత్రంలో ఎక్కడైనా **వైట్‌నర్/బ్లేడ్/ఎరేజర్/చాక్ పౌడర్ ఉపయోగించడం లేదా OMR సమాధాన పత్రంలో సమాధానాలను మార్చడానికి ఏవిధమైన దిద్దుబాటు చర్యలు చేసినా మొత్తం సమాధాన పత్రం పరిగణించబడదు.**

**ఉదా :** ప్రశ్న యొక్క క్రమసంఖ్య **1** కి సమాధానం **(2)** అయినప్పుడు, దానిని ఈ క్రింది విధంగా గుర్తించవలెను.

1 ① ● ③ ④

7. OMR సమాధాన పత్రమును మడవటం గాని, చింపటం గాని, గీతలు గీయటం గాని, పిన్ చేయటం గాని లేదా ఏదైనా రఫ్ వర్క్ గాని చేసినచో, మీ OMR సమాధాన పత్రం **పరిగణించబడదు.**

8. సమాధానములను ప్రశ్నపత్రము పై **గుర్తించరాదు.** దీనిని అతిక్రమించినచో తీవ్రంగా పరిగణించబడుతుంది.

9. రఫ్ వర్క్ ను ప్రశ్న పత్రంలోని చివరి పేజీలో మాత్రమే చేయాలి. వేరే ఎక్కడా చేయరాదు.

10. కాలిక్యులేటర్లు, మ్యాథమెటికల్/లాగ్ టేబుల్స్, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ ఇన్‌స్ట్రుమెంట్స్ డిజిటల్ వాచీలు మొదలైన ఏ రకమైన ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష హాల్‌లోకి తీసుకొని రాకూడదు. ఆ విధమైన పరికరాలను కలిగి ఉన్నట్లైతే దానిని చీటింగ్‌గా పరిగణించి, కఠినమైన చర్య తీసుకోబడును.

11. G.O. Ms. No. 385, GA (Ser.A) Dept., dt: 18/10/2016 ప్రకారం, ఏ అభ్యర్థి అయినా చీటింగ్/కాపీ మొదలగునవి చేయడానికి ప్రయత్నించినట్లైతే వారు అభియోగము (పోలీసు కేసు) మరియు బహిష్కరణకు గురి అవుతారు.

12. పరీక్ష హాలులో అభ్యర్థులు పరీక్ష పూర్తి అయ్యే వరకు (1 గంట 40 నిమిషములు) ఉండవలెను. ఏ అభ్యర్థి గాని పరీక్ష మధ్యలో ఎట్టి పరిస్థితులలోనూ బయటకు పంపబడరు.

13. పరీక్ష హాలును వదిలి వెళ్ళునపుడు, అభ్యర్థి తన OMR సమాధాన పత్రం పైనున్న పత్రము (ఒరిజినల్) ను అక్కడ ఉన్న పర్యవేక్షకునికి (Invigilator) ఇచ్చి, రెండవ OMR సమాధాన పత్రంను (నకలు) తీసుకొని వెళ్ళవచ్చును. OMR సమాధాన పత్రం (Original) ను వెంట తీసుకొనివెళ్ళినచో క్రిమినల్ నేరంగా పరిగణించబడును.

## INSTRUCTIONS

1. The Question Paper contains **100** questions. Each question carries 1 mark. For each wrong answer $1/3^{rd}$ mark will be deducted.

2. The Question Paper is set in English and translated into Telugu language. **The English version will be considered as the authentic version for valuation purpose.**

3. Please check the Question Paper and ensure that it contains all the questions. If you find any defect in the Question Paper or OMR Answer Sheet, please get it replaced immediately. The OMR Answer Sheet is in duplicate. Do not separate the copies. The markings on the first page will automatically come on the second copy also. The first copy (Original) will be retained for evaluation and the second copy (Duplicate) can be taken by the candidate.

4. Write your Registered Number on the top of the Question Paper. On the right hand corner of the first page, the Question Paper Series is printed as Ⓐ or Ⓑ or Ⓒ or Ⓓ. On the OMR Answer Sheet, Side-1 at the right top corner at Part C, the Question Paper Series is printed as Ⓐ Ⓑ Ⓒ Ⓓ. **Darken the appropriate circle, as per your Question Paper Series with Blue/Black Ball point pen. Gel pens/pencils are not allowed.**

**Example to fill up the Question Paper Series on the OMR Answer Sheet**

If your Question Paper Series is **A**, please fill as shown below :

● Ⓑ Ⓒ Ⓓ

***If you have not marked the Question Paper Series on the OMR Answer Sheet, Side-1 at Part C with blue/black ball point pen, or marked in a way that it leads to discrepancy in determining the exact Question Paper Series, then your Answer Sheet will be invalidated without any further notice. No correspondence will be entertained in the matter.***

5. Please get the signature of the Invigilator affixed in the space provided at the top of the OMR Answer Sheet. The OMR Answer Sheet without the signature of the Invigilator will be **invalidated**.

6. Each question is followed by 4 answer choices. Of these, you have to carefully select one correct answer and mark it on the OMR Answer Sheet by completely darkening the appropriate circle for the question. If more than one circle is darkened, the answer will not be valued at all. Use Blue or Black Ball point pen to make thick mark to fill the circle completely. Make **no** other stains or marks. Using **Whitener/Blade/Eraser/Chalk Powder anywhere on the OMR Answer Sheet or any kind of tampering to change the answers on OMR Answer Sheet will lead to invalidation of the entire OMR Answer Sheet.**

   **e.g.** : If the answer for Question No. **1** is Answer choice **(2)**, it should be marked as follows :

   1 | ① | ● | ③ | ④ |

7. Do **not** fold, tear, wrinkle, tie, staple, do any rough work or make any stray marks on the OMR Answer Sheet. Otherwise your OMR Answer Sheet will be **invalidated.**

8. Do **not** mark answer choices on the Question Paper. Violation of this will be viewed seriously.

9. Rough work may be done on the last page of the Question Paper only. It should not be done anywhere else.

10. Any type of Electronic Devices such as Calculators, Mathematical/Log Tables, Mobile Phones, Bluetooth instruments, Digital Watches etc., should not be brought into the Examination Hall. If found in possession of such devices, it will be considered as cheating and strict action taken.

11. As per G.O. Ms. No. 385, GA (Ser.A) Dept., dt: 18/10/2016, if any candidate attempts to use any means to cheat/copy etc., he/she is liable for prosecution (Police Case) and debarment.

12. Candidates should stay in the Examination Hall till expiry of Full Time i.e. 1 Hour 40 Minutes. No candidate shall be allowed to leave the Hall in the middle of the examination under any circumstances.

13. Before leaving the examination hall, the candidate should hand over the OMR Answer Sheet top sheet (Original) to the Invigilator and carry the bottom sheet (Duplicate) for his/her record. Carrying away Original OMR Answer Sheet will be a criminal offence.

1. Which blood group is known as the universal recipient ?

(1) O (2) B

(3) A (4) AB

సార్వత్రిక రక్త గ్రహీత అని ఏ రక్త సమూహాన్ని అంటారు ?

(1) O (2) B

(3) A (4) AB

2. What percentage of nitrogen is present in the atmosphere ?

(1) 60 (2) 90

(3) 78 (4) 40

వాతావరణంలో గల నత్రజని శాతము ఎంత ?

(1) 60 (2) 90

(3) 78 (4) 40

3. Vitamin 'A' deficiency cause which type of disease ?

(1) Rickets

(2) Vision loss and blindness

(3) Muscle damage

(4) Blood clotting

విటమిన్ 'A' లోపము వలన కలుగు వ్యాధి ఏది ?

(1) ఎముకలు బలహీనంగా మారడము (రికెట్స్)

(2) దృష్టి లోపము మరియు అంధత్వము

(3) కండరాల బలహీనత

(4) రక్తము గడ్డకట్టడము

1029841

4. What is the main function of nucleic acids in human beings ?
(1) Storage and expression of genetic information
(2) To transport oxygen
(3) To provide energy for muscles
(4) To maintain the body temperature

మానవులలో న్యూక్లియిక్ ఆమ్లాల ముఖ్యమయిన ప్రధాన విధి ఏది ?
(1) జన్యు సమాచారాన్ని నిల్వచేయడం
(2) ఆక్సిజన్ రవాణా
(3) కండరాలకు శక్తిని అందించడానికి
(4) శరీర ఉష్ణోగ్రతను సంరక్షించడము

5. What is the main function of the kidneys in the human body ?
(1) To produce digestive enzymes
(2) To filter waste products and excess of water from the blood
(3) Help the body to absorb nutrients from the food
(4) To pump the blood throughout the body

మానవ శరీరంలో మూత్రపిండాల ప్రధాన విధి ఏది ?
(1) జీర్ణ వ్యవస్థకు కావలసిన ఎంజైములను ఉత్పత్తి చేయడము
(2) రక్తాన్ని వడపోసి వ్యర్థ పదార్థాలను తొలగించడము
(3) మానవ శరీరానికి కావలసిన పోషకాలను ఆహారము నుంచి గ్రహిస్తాయి
(4) మానవ శరీరానికి రక్త సరఫరా చేస్తుంది

6. What is the main role of photosynthesis in plants ?
(1) To make their own food
(2) To absorb water from the soil
(3) To take in carbon dioxide and release helium
(4) To transport vitamins through the stem

మొక్కలలో కిరణజన్య సంయోగక్రియ యొక్క ప్రధాన విధి ఏమి ?
(1) మొక్కలకు కావలసిన ఆహారాన్ని తయారు చేసుకొనే ప్రక్రియ
(2) నేల నుండి నీటిని గ్రహించడము
(3) మొక్కల ద్వారా కార్బన్ డయాక్సైడ్ తీసుకొని హీలియంను విడుదల చేయడం
(4) మొక్కల కాండము ద్వారా విటమిన్లు రవాణా చేయడము

7. Which organelle is called power house of the cell ?

(1) Ribosomes
(2) Lysosomes
(3) Mitochondria
(4) Golgi apparatus

కణము యొక్క “పవర్ హౌస్” అని పిలువబడే అంగం ఏది ?

(1) రైబోజోములు
(2) లైసోజోములు
(3) మైటోకాండ్రియ
(4) గాల్జి అపరేటస్

8. What is the role of the ozone layer in earth's atmosphere ?

(1) To produce oxygen for living things
(2) Act as earth's shield and absorbing harmful ultraviolet radiation from the sun
(3) To trap heat and keep the earth warm
(4) To reflect sunlight back into the space

భూమి యొక్క ఆవరణములోని ఓజోన్ పొర పాత్ర ఏమి ?

(1) జీవులకు అవసరమైన ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తుంది
(2) సూర్యుని నుండి వచ్చే హానికరమైన అతినీల లోహిత కిరణాలను గ్రహించి భూమిని కాపాడే ఒక రక్షక కవచం
(3) వేడిని గ్రహించి భూమిని వెచ్చగా ఉంచుతుంది
(4) సూర్య కాంతిని తిరిగి అంతరిక్షంలోకి ప్రతిఫలింప చేయుట

9. What is a gene ?

(1) A hereditary unit
(2) One type of cells found in the brain
(3) A protein that helps for digestion of food
(4) It gives energy to the muscle

జన్యువు అనగా ఏమి ?

(1) ఒక వంశపారంపర్య ప్రమాణం
(2) మెదడులో ఉన్న ఒక రకమైన కణజాలం
(3) ఆహారము జీర్ణము కావడానికి ఉపయోగపడే ప్రొటీను
(4) కండరాలకు శక్తిని ఇస్తుంది

**10.** What is vermicompost ?

(1) A chemical fertilizer made in factories

(2) Red soil with rich nutrients

(3) The earthworms convert the organic waste into rich manure

(4) Farmyard manure

వర్మీ కంపోస్ట్ అంటే ఏమి ?

(1) కర్మాగారాల్లో తయారయ్యే రసాయన ఎరువులు

(2) పోషకాలు సమృద్ధిగా ఉన్న ఎర్ర నేల

(3) వానపాములు సేంద్రీయ వ్యర్థాలను పోషకాలతో కూడిన ఎరువుగా మారుస్తాయి

(4) పశువుల ఎరువు

**11.** What is the meaning of white revolution ?

(1) To increase the production of milk in India

(2) To increase the rice production in India

(3) To Promote textile industries in India

(4) To increase the groundnut production in India

శ్వేత విప్లవం అంటే ఏమి ?

(1) భారతదేశంలో పాల ఉత్పత్తి మెరుగుపరచడం

(2) భారతదేశంలో బియ్యం ఉత్పత్తిని మెరుగుపరచడం

(3) భారతదేశంలో జౌళి పరిశ్రమను మెరుగుపరచడం

(4) భారతదేశంలో వేరుశనగ ఉత్పత్తిని పెంచడము

**12.** Which of these is a renewable source of energy ?

(1) Coal (2) Petroleum (3) Wind (4) Natural gas

వీటిలో ఏది పునరుత్పాదక శక్తి వనరు ?

(1) బొగ్గు (2) పెట్రోలియం (3) గాలి (4) సహజ వాయువు

**13.** Which State hosted the Khelo India Youth Games in 2025 ?

(1) Arunachal Pradesh (2) Bihar

(3) Meghalaya (4) Nagaland

2025 లో భారత యువజన క్రీడలకు (Khelo India Youth Games) ఏ రాష్ట్రం ఆతిథ్యం ఇచ్చింది ?

(1) అరుణాచల్ ప్రదేశ్ (2) బీహార్

(3) మేఘాలయ (4) నాగాలాండ్

14. Who chaired the committee set up to review reforms in the insurance sector ?

(1) Shaktikanta Das
(2) Dinesh Khara
(3) Debasish Panda
(4) Urjit Patel

బీమా రంగంలో సంస్కరణల సమీక్ష కమిటీకి అధ్యక్షత వహించిన వారు ఎవరు ?

(1) శక్తి కాంత్ దాస్
(2) దినేష్ ఖరా
(3) దేబశీస్ పాండా
(4) ఉర్జిత్ పటేల్

15. Which city was declared the cleanest city in the Swachh Survekshan 2024-25 ?

(1) Bhopal
(2) Surat
(3) Indore
(4) Lucknow

2024-25 సంవత్సరంలో స్వచ్ఛ-సర్వేక్షణలో (Swachh Survekshan) అత్యంత పరిశుభ్రమైన నగరంగా ఎంపికైనది ఏది ?

(1) భోపాల్
(2) సూరత్
(3) ఇండోర్
(4) లక్నో

16. Which country honored Indian Prime Minister Shri Narendra Modi with the "Grand Cross of the Order of Makarios III", its highest civilian award ?

(1) Greece
(2) Cyprus
(3) Egypt
(4) Brazil

భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీకి అత్యున్నత పౌర పురస్కారం "గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్ III" అందజేసిన దేశం ఏది ?

(1) గ్రీస్
(2) సైప్రస్
(3) ఈజిప్ట్
(4) బ్రెజిల్

17. Which Indian Air Force Officer, selected for ISRO's Gaganyaan Mission, became the first Indian astronaut to travel to the International Space Station (ISS) aboard the Axiom Mission 4 in 2025 ?

(1) Rakesh Sharma
(2) Shubhanshu Shukla
(3) Kalpana Chawla
(4) Sunita Williams

2025 లో ఆక్సియం మిషన్ 4 (Axiom Mission 4) ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ISS) కి ప్రయాణించిన, ISRO గగనయాన్ మిషన్ కోసం ఎంపికైన భారత వాయుసేన అధికారి ఎవరు ?

(1) రాకేశ్ శర్మ
(2) శుభాన్షు శుక్లా
(3) కల్పనా చావ్లా
(4) సునీత విలియమ్స్

18. Who were the two distinguished women officers who led the Indian government's media briefing on Operation Sindoor, showcasing their pivotal roles in the strategic military response ?

(1) Colonel Prerna Deosthalee and Wing Commander Vyomika Singh

(2) Colonel Sofiya Qureshi and Wing Commander Vyomika Singh

(3) Colonel Sofiya Qureshi and Commander Prerna Deosthalee

(4) Wing Commander Vyomika Singh and Commander Prerna Deosthalee

ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత ప్రభుత్వ మీడియా సమావేశాన్ని నడిపించిన, వ్యూహాత్మక సైనిక ప్రతిస్పందనలో కీలక పాత్ర పోషించిన ఇద్దరు ప్రసిద్ధ మహిళా అధికారులు ఎవరు ?

(1) కర్నల్ ప్రేర్నా డియోస్థాలీ మరియు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్

(2) కర్నల్ సోఫియా కురేషి మరియు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్

(3) కర్నల్ సోఫియా కురేషి మరియు కమాండర్ ప్రేర్నా డియోస్థాలీ

(4) వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మరియు కమాండర్ ప్రేర్నా డియోస్థాలీ

19. What is the primary objective of the 'Stree Shakti' Scheme launched by the Andhra Pradesh government ?

(1) To provide free healthcare services to women

(2) To offer free bus travel to women across the state

(3) To distribute financial aid to women entrepreneurs

(4) To establish women's empowerment centers

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి ?

(1) మహిళలకు ఉచిత వైద్య సేవలను అందించడం

(2) రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించడం

(3) మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సహాయం పంపిణీ చేయడం

(4) మహిళా సాధికార కేంద్రాలను స్థాపించడం

20. Which district in Andhra Pradesh was chosen as the site for a major new wind power project partnership in 2025 ?

(1) Guntur (2) Anantapur (3) Visakhapatnam (4) Krishna

ఆంధ్రప్రదేశ్‌లో 2025 లో ఒక ప్రధాన కొత్త విండ్ పవర్ ప్రాజెక్ట్ భాగస్వామ్యానికి ఏ జిల్లా ఎంపిక చేయబడింది ?

(1) గుంటూరు (2) అనంతపురం (3) విశాఖపట్నం (4) కృష్ణా

21. Hindalco Industries plans to invest ₹ 586 crore in Andhra Pradesh to manufacture aluminium parts for which company's products ?

(1) Samsung (2) Xiaomi (3) OnePlus (4) Apple (iPhone)

హిండాల్కో ఇండస్ట్రీస్ ఆంధ్రప్రదేశ్‌లో ₹ 586 కోట్లు పెట్టుబడి పెట్టి అల్యూమినియం భాగాలను తయారుచేయాలని యోచిస్తోంది. ఈ భాగాలు ఏ కంపెనీ ఉత్పత్తుల కోసం ఉపయోగించబడతాయి ?

(1) సామ్‌సంగ్ (2) షావోమీ (3) వన్‌ప్లస్ (4) ఆపిల్ (ఐఫోన్)

22. Which district in Andhra Pradesh became the first to have 100% CCTV camera coverage ?

(1) Guntur (2) NTR District (3) Visakhapatnam (4) Tirupati

ఆంధ్రప్రదేశ్‌లో 100% సీసీటీవీ కెమెరా కవరేజ్ కలిగిన తొలి జిల్లా ఏది ?

(1) గుంటూరు (2) ఎన్టీఆర్ జిల్లా (3) విశాఖపట్నం (4) తిరుపతి

23. The Department of adult education launched the programme of _________ to achieve 100% literacy in Andhra Pradesh.

(1) Swarna Andhra
(2) Sakshara Andhra
(3) Akshara Andhra
(4) Chaduvula Andhra

ఆంధ్రప్రదేశ్‌లో 100% అక్షరాస్యత సాధించడానికి వయోజన విద్యాశాఖ _________ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

(1) స్వర్ణ ఆంధ్ర
(2) సాక్షర ఆంధ్ర
(3) అక్షర ఆంధ్ర
(4) చదువుల ఆంధ్ర

24. Indian Railways successfully tested country's first Hydrogen powered coach at

(1) Chennai
(2) Mumbai
(3) Visakhapatnam
(4) Gujarat

దేశంలో మొట్టమొదటి హైడ్రోజన్ ఆధారిత కోచ్‌ను భారతరైల్వేలు విజయవంతంగా ఇక్కడ పరీక్షించారు

(1) చెన్నై
(2) ముంబై
(3) విశాఖపట్నం
(4) గుజరాత్

25. Which religious sect enjoyed great popularity under eastern Chalukyaas of Vengi ?

(1) Saivism
(2) Vaishnavism
(3) Buddhism
(4) Jainism

తూర్పు చాళుక్యుల (వేంగి) పాలనలో ఏ మత శాఖ గొప్ప ప్రజాదరణ పొందింది ?

(1) శైవమతం
(2) వైష్ణవమతం
(3) బౌద్ధమతం
(4) జైనమతం

**26.** Along with Madhan Mohan Malaviya, who is the founding member of Benaras Hindu College ?

(1) Annie Besant (2) Swami Sahajananda

(3) Dayananda Saraswati (4) Swami Vivekananda

మదన్ మోహన్ మాలవ్యతో పాటు, బెనారస్ హిందు కాలేజీ వ్యవస్థాపక సభ్యులు ఎవరు ?

(1) అన్నీ బెసెంట్ (2) స్వామి సహజానంద

(3) దయానంద సరస్వతీ (4) స్వామి వివేకానంద

**27.** From which university, Dr. B. R. Ambedkar received an honorary D. Litt Degree in 1953 ?

(1) University of Bombay (2) University of Kolkata

(3) University of Madras (4) Osmania University

డా. బి. ఆర్. అంబేద్కర్ 1953 లో ఏ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ డిగ్రీని అందుకున్నారు ?

(1) బొంబాయి విశ్వవిద్యాలయం (2) కోలకత్తా విశ్వవిద్యాలయం

(3) మద్రాస్ విశ్వవిద్యాలయం (4) ఉస్మానియా విశ్వవిద్యాలయం

**28.** Who was the foreign ambassador who visited Mauryan court and provided detailed accounts of its administration, economy and urban life ?

(1) Megasthenes (2) Fa-Hien

(3) Al-Masaudi (4) Marco Polo

మౌర్య ఆస్థానాన్ని సందర్శించి, దాని పరిపాలన ఆర్థిక వ్యవస్థ మరియు పట్టణ జీవితం గురించి వివరణాత్మక వివరాలను అందించిన విదేశీ రాయబారి ఎవరు ?

(1) మెగస్తనీస్ (2) ఫా-హియాన్

(3) అల్-మసౌది (4) మార్కోపోలో

**29.** Which of the following was a common feature of Rajput War strategy ?

(1) Gorilla war fare

(2) Naval war fare and sea rides

(3) Direct combat with emphasis on personal valor

(4) Use of gun powder and cannons

రాజ్‌పుత్ యుద్ధ వ్యూహంలో సాధారణ లక్షణం కింది వాటిలో ఏది ?

(1) గొరిల్లా యుద్ధం

(2) నౌకాదళ యుద్ధం మరియు సముద్ర ప్రయాణాలు

(3) వ్యక్తిగత శౌర్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యక్ష పోరాటం

(4) గన్ పౌడర్ మరియు ఫిరంగుల వాడకం

30. Avesta was written in _______ language.
(1) Arabic (2) Turkish (3) Iranian (4) Hebrew

అవేస్తాను _______ భాషలో వ్రాసిరి.
(1) అరబిక్ (2) టర్కిష్ (3) ఇరానియన్ (4) హెబ్రూ

31. The 24th Jain Thirthankara was
(1) Rishabha (2) Parshavanatha
(3) Siddhartha (4) Vardhamana Mahavira

ఇరవైనాలుగవ జైన తీర్థంకరుడు.
(1) రిషభ (2) పార్శ్వనాథ
(3) సిద్ధార్థ (4) వర్ధమాన మహావీర

32. In 326 BC Alexander marched to India through the __________ pass.
(1) Jelep La (2) Nathula (3) Khyber (4) Balan

క్రీ.పూ. 326 వ సంవత్సరము భారతదేశమునకు అలెగ్జాండర్ వచ్చిన మార్గము
(1) జెలెప్ లా (2) నాథులా (3) ఖైభర్ (4) బాలన్

33. The Official Language of the Satavahanas was
(1) Pali (2) Prakrit (3) Apabhramsa (4) Khariboli

శాతవాహనుల రాజ భాష
(1) పాళి (2) ప్రాకృతమ్ (3) అపభ్రంశ (4) ఖరిభోలి

34. Rajatarangini was composed by
(1) Jayanaka (2) Hasan Nizami (3) Humayun (4) Kalhana

'రాజతరంగిణి' గ్రంథ రచయిత
(1) జయనక (2) హసన్ నిజామి (3) హుమయున్ (4) కల్హణ

35. The Kailasa Temple at Ellora was carved during the reign of
(1) Krishna I (2) Rajendra (3) Narasimha I (4) Raja raja

__________ రాజు కాలమున ఎల్లోరాలో కైలాస గుడిని మలచిరి
(1) మొదటి క్రిష్ణ (2) రాజేంద్ర (3) మొదటి నరసింహ (4) రాజ రాజ

**36.** Harihara and Bukka belonged to the ___________ Dynasty.

(1) Saluva (2) Sangama (3) Araveti (4) Tuluva

హరిహర మరియు బుక్కరాయలు ___________ రాజ్య వంశమునకు చెందిన వారు.

(1) సాలువ (2) సంగమ (3) అరవీటి (4) తుళువ

**37.** The Deccan Plateau is mostly composed of which type of rock ?

(1) Granite (2) Basalt (3) Sandstone (4) Limestone

దక్కన్ పీఠభూమి ప్రధానంగా ఏ రకమైన శిలలతో ఏర్పడింది ?

(1) గ్రానైట్ (2) బసాల్ట్ (3) ఇసుకరాయి (4) సున్నపురాయి

**38.** Which soil is best suited for cotton cultivation in India ?

(1) Alluvial soil (2) Black soil (3) Red soil (4) Laterite soil

భారతదేశంలో పత్తి సాగుకు ఏ మట్టి అనుకూలంగా ఉంటుంది ?

(1) ఒండ్రు నేల (2) నల్ల నేల (3) ఎర్ర నేల (4) లేటరైట్ నేల

**39.** The highest peak in South India is

(1) Doddabetta (2) Anamudi (3) Mahendragiri (4) Nallamala Hills

దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన శిఖరం ఏది ?

(1) దొడ్డబెట్ట (2) అనముడి (3) మహేంద్రగిరి (4) నల్లమల కొండలు

**40.** The Eastern Ghats in Andhra Pradesh are mostly

(1) Continuous mountain range
(2) Discontinuous and eroded hills
(3) Snow-capped peaks
(4) Volcanic mountains

ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు కనుమలు ప్రధానంగా ఎలా ఉంటాయి ?

(1) నిరంతర పర్వత శ్రేణి
(2) నిరంతరాయం కాని మరియు కోతకు గురైన కొండలు
(3) మంచుతో కప్పబడిన శిఖరాలు
(4) అగ్నిపర్వతాలు

41. The State which is the largest producer of mica in India is

(1) Andhra Pradesh (2) Rajasthan

(3) Jharkhand (4) Odisha

భారతదేశంలో మైకా అత్యధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం ఏది ?

(1) ఆంధ్రప్రదేశ్ (2) రాజస్థాన్

(3) జార్ఖండ్ (4) ఒడిస్సా

42. The Longest National Highway passing through Andhra Pradesh is

(1) NH 16 (Chennai-Kolkata)

(2) NH 44 (Kanyakumari-Sri Nagar)

(3) NH 65 (Pune-Machilipatnam)

(4) NH 30 (Sitarganj-Raipur)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుండా వెళ్ళే అత్యంత పొడవైన జాతీయ రహదారి ఏది ?

(1) NH 16 (చెన్నై–కోల్‌కత్తా)

(2) NH 44 (కన్యాకుమారి–శ్రీనగర్)

(3) NH 65 (పూణె–మచిలీపట్నం)

(4) NH 30 (సితార్‌ఘంజ్–రాయ్‌పుర్)

43. The Chilika Lake, Asia's largest brackish water lagoon, is located in

(1) Odisha (2) Andhra Pradesh

(3) Tamil Nadu (4) Kerala

ఆసియాలోనే అతిపెద్ద ఉప్పునీటి సరస్సు అయిన చిలికా సరస్సు ఎక్కడ ఉంది ?

(1) ఒడిస్సా (2) ఆంధ్రప్రదేశ్

(3) తమిళనాడు (4) కేరళ

44. Which State in India has the longest Coastline ?

(1) Andhra Pradesh (2) Gujarat (3) Tamil Nadu (4) Maharashtra

భారతదేశంలో అతి పొడవైన తీరరేఖ కలిగిన రాష్ట్రం ఏది ?

(1) ఆంధ్రప్రదేశ్ (2) గుజరాత్ (3) తమిళనాడు (4) మహారాష్ట్ర

45. The Godavari River divides into how many distributaries before entering the Bay of Bengal ?

(1) 3 (2) 2 (3) 4 (4) 5

గోదావరి నది బంగాళాఖాతంలో ప్రవేశించే ముందు ఎన్ని ఉపనదులుగా విభజించబడుతుంది ?

(1) 3 (2) 2 (3) 4 (4) 5

46. Which irrigation project in Andhra Pradesh is known as the "Lifeline of North Coastal Andhra Pradesh" ?

(1) Polavaram (2) Vamsadara
(3) Nagarjuna Sagar (4) Sri Sailam

ఉత్తర తీర ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా పిలవబడే సాగునీటి ప్రాజెక్టు ఏది ?

(1) పోలవరం (2) వంశధార
(3) నాగార్జున సాగర్ (4) శ్రీశైలం

47. Which of the following irrigation projects is constructed across the Tungabhadra River ?

(1) Pulichintala Project (2) Tungabhadra Dam
(3) Dhavaleswaram Barrage (4) Nagarjuna Sagar

క్రింది సాగునీటి ప్రాజెక్టులలో ఏది తుంగభద్ర నది పై నిర్మించబడింది ?

(1) పులిచింతల ప్రాజెక్టు (2) తుంగభద్ర డ్యామ్
(3) ధవళేశ్వరం బ్యారేజ్ (4) నాగార్జున సాగర్

48. The Pulicat Lake is separated from the Bay of Bengal by which island ?

(1) Sriharikota (2) Netrani (3) Sagar Island (4) Pamban

పులికాట్ సరస్సు బంగాళాఖాతం నుండి ఏ ద్వీపం ద్వారా వేరుపరచబడింది ?

(1) శ్రీహరికోట (2) నేత్రాని (3) సాగర్ ద్వీపం (4) పంబన్

49. Which Article of the Indian Constitution Guarantees the Right to Equality ?

(1) Article 14 (2) Article 19 (3) Article 21 (4) Article 25

భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ సమానత్వ హక్కుకు హామీ ఇస్తుంది ?

(1) ఆర్టికల్ 14 (2) ఆర్టికల్ 19 (3) ఆర్టికల్ 21 (4) ఆర్టికల్ 25

**50.** Which Schedule of the Constitution contains the list of official languages ?

(1) Fifth Schedule
(2) Eighth Schedule
(3) Ninth Schedule
(4) Tenth Schedule

భారత రాజ్యాంగంలోని ఏ షెడ్యూల్‌లో అధికార భాషల జాబితా ఉంటుంది ?

(1) ఐదవ షెడ్యూల్
(2) ఎనిమిదవ షెడ్యూల్
(3) తొమ్మిదవ షెడ్యూల్
(4) పదవ షెడ్యూల్

**51.** Which Constitutional Amendment added the words 'Socialist' and 'Secular' to the Preamble ?

(1) 42nd Amendment
(2) 44th Amendment
(3) 52nd Amendment
(4) 86th Amendment

భారత రాజ్యాంగ ప్రవేశికలో 'సామ్యవాదం' మరియు 'లౌకికత్వం' అనే పదాలను చేర్చిన రాజ్యాంగ సవరణ ఏది ?

(1) 42 వ సవరణ
(2) 44 వ సవరణ
(3) 52 వ సవరణ
(4) 86 వ సవరణ

**52.** Who appoints the Chief Justice of India ?

(1) President
(2) Prime Minister
(3) Law Minister
(4) Supreme Court Collegium

భారత ప్రధాన న్యాయమూర్తిని ఎవరు నియమిస్తారు ?

(1) రాష్ట్రపతి
(2) ప్రధాన మంత్రి
(3) న్యాయశాఖ మంత్రి
(4) సుప్రీం కోర్టు కలేజియం

**53.** Which of the following features of the Indian Constitution indicates that India has adopted the Parliamentary System of Government ?

(1) Separation of Powers
(2) Rule of Law
(3) Collective responsibility of the Council of Ministers
(4) Judicial Review

భారత రాజ్యాంగంలోని క్రింది లక్షణాలలో ఏది భారతదేశం పార్లమెంటరీ పాలన విధానాన్ని స్వీకరించిందని సూచిస్తుంది ?

(1) అధికారాల విభజన
(2) చట్ట పరిపాలన
(3) మంత్రివర్గ సమూహా బాధ్యత
(4) న్యాయ సమీక్ష





[redacted]

**54.** Under which Article can the President of India proclaim a National Emergency ?

(1) Article 352 (2) Article 356

(3) Article 360 (4) Article 365

భారత రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ ఆర్టికల్ కింద ప్రకటించగలరు ?

(1) ఆర్టికల్ 352 (2) ఆర్టికల్ 356

(3) ఆర్టికల్ 360 (4) ఆర్టికల్ 365

**55.** The economist who spoke about the vicious circles of poverty is

(1) Ragnar Nurkse (2) Hirschman

(3) Rodan (4) Amartya Sen

పేదరిక విషవలయాలను గురించి చెప్పిన ఆర్థికవేత్త

(1) రాగ్నర్ నర్క్సే (2) హర్షమన్

(3) రోడాన్ (4) అమర్త్య సేన్

**56.** When did the Indian rupee sign ₹ come into effect ?

(1) July 2008 (2) July 2009

(3) July 2010 (4) July 2007

భారతీయ రూపాయి చిహ్నం ₹ ఎప్పటి నుండి అమలులోకి వచ్చింది ?

(1) జూలై 2008 (2) జూలై 2009

(3) జూలై 2010 (4) జూలై 2007

**57.** Andhra Bank was merged in which Bank ?

(1) Central Bank of India

(2) Union Bank of India

(3) Punjab Bank of India

(4) State Bank of India

ఆంధ్ర బ్యాంకు ఏ బ్యాంకులో విలీనం అయింది ?

(1) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(2) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(3) పంజాబ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

58. When was the Mid-day Meal Scheme, established to increase the nutritional level of all school children in the country, introduced ?

(1) 1992 (2) 1995 (3) 1999 (4) 2005

దేశంలో స్కూలు పిల్లలందరికీ పోషకాహార స్థాయిని పెంచడానికి ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకం ఎప్పుడు ప్రవేశపెట్టారు ?

(1) 1992 (2) 1995 (3) 1999 (4) 2005

59. For digital transactions, the Reserve Bank has assigned an Indian Financial System Code to each bank branch. How many letters and digits are there in total in this code ?

(1) 7 (2) 9 (3) 11 (4) 12

డిజిటల్ లావాదేవీల కోసం ప్రతి బ్యాంకు బ్రాంచికి రిజర్వ్ బ్యాంకు ఒక ఇండియన్ ఫైనాన్షియల్ సిస్టం కోడ్ కేటాయించింది అయితే ఆ కోడ్‌లో అక్షరాలు మరియు అంకెలు మొత్తం ఎన్ని కలవు ?

(1) 7 (2) 9 (3) 11 (4) 12

60. What is Primary Deficit ?

(1) Fiscal Deficit – Interest Payments
(2) Revenue Deficit – Interest Payments
(3) Previous Year's Deficit
(4) Current Account Deficit – Fiscal Deficit

ప్రాథమిక లోటు అనగా

(1) కోశ లోటు – వడ్డీ చెల్లింపులు
(2) రెవెన్యూ లోటు – వడ్డీ చెల్లింపులు
(3) ముందు సంవత్సరపు లోటు
(4) కరెంట్ అకౌంట్ లోటు – కోశ లోటు

61. Arrange the following in logical order

a. Frog
b. Eagle
c. Grasshopper
d. Snake
e. Grass

(1) a, c, e, b, d (2) e, c, a, d, b (3) c, d, b, e, a (4) e, c, d, b, a

క్రింది వాటిని తార్కిక క్రమంలో అమర్చండి

a. కప్ప
b. డేగ
c. మిడత
d. పాము
e. గడ్డి

(1) a, c, e, b, d (2) e, c, a, d, b (3) c, d, b, e, a (4) e, c, d, b, a

**62.** P and Q are brothers. R and S are sisters. P's son is S's brother. How is R related to P ?

(1) Aunt  (2) Sister

(3) Mother  (4) Daughter

P మరియు Q సోదరులు, R మరియు S సోదరీమణులు. P కొడుకు S సోదరుడు. P కి R ఎలాంటి సంబంధం కలిగి ఉంటుంది ?

(1) అత్త  (2) సోదరి

(3) అమ్మ  (4) కూతురు

**63.** What comes next ?

7, 9, 16, 25, 41, 66, ____

(1) 117  (2) 133

(3) 127  (4) 107

ఈ శ్రేణిలో తరువాత సంఖ్య ఏది : 7, 9, 16, 25, 41, 66, ____

(1) 117  (2) 133

(3) 127  (4) 107

**64.** There are some benches in a classroom. If 4 students sit on each bench, then 3 benches are left unoccupied. However, if 3 students sit on each bench, 3 students are left standing. How many students are there in the class ?

(1) 36  (2) 48

(3) 56  (4) 64

ఒక తరగతి గదిలో కొన్ని బెంచీలు వున్నాయి. ప్రతి బెంచీపై 4 మంది విద్యార్థులు కూర్చుంటే, 3 బెంచీలు ఖాళీగా ఉంటాయి. అయితే, ప్రతి బెంచీ పై 3 మంది విద్యార్థులు కూర్చుంటే, 3 మంది విద్యార్థులు నిల్చునేలా మిగిలి పోతారు తరగతిలో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు ?

(1) 36  (2) 48

(3) 56  (4) 64

**65.** If P denotes ÷, Q denotes ×, R denotes + and S denotes –, then the value of 14Q27P9R5S19.

(1) 47  (2) 42

(3) 32  (4) 28

P అంటే ÷, Q అంటే ×, R అంటే + మరియు S అంటే –, అని భావిస్తే 14Q27P9R5S19 విలువ ఎంత ?

(1) 47  (2) 42

(3) 32  (4) 28

66. Garima is taller than Sarita but not taller than Rina. Rina and Tanya are of the same height. Garima is shorter than Anu. Among all the girls, who is the shortest ?

(1) Anu
(2) Sarita
(3) Garima
(4) Rina and Tanya

గరిమ సరిత కంటే పొడవుగా వుంటుంది కాని రీనా కంటే పొడవుగా ఉండదు. రీనా మరియు తాన్య ఒకే ఎత్తు. గరిమ అను కంటే పొట్టిగా ఉంటుంది. అయితే అందరు అమ్మాయిలలో ఎవరు పొట్టిగా ఉంటారు ?

(1) అను
(2) సరిత
(3) గరిమ
(4) రీనా మరియు తాన్య

67. Which number comes next in the following series ?

2, 5, 10, 17, 26, 37, 50, ____

(1) 17
(2) 37
(3) 65
(4) 26

క్రింది శ్రేణిలో తరువాత వచ్చే సంఖ్య ఎంత ?

2, 5, 10, 17, 26, 37, 50, ____

(1) 17
(2) 37
(3) 65
(4) 26

68. If E = 10, J = 20, O = 30 and T = 40, what will be P + E + S + T = ?

(1) 120
(2) 164
(3) 82
(4) 51

E = 10, J = 20, O = 30 మరియు T = 40 అయితే P + E + S + T = ?

(1) 120
(2) 164
(3) 82
(4) 51

69. The acute angle between the two hands of a clock when it shows 4 : 15 PM in degrees is

(1) 45
(2) 36
(3) 37½
(4) 67½

సాయంత్రం 4 : 15 ని చూపించినప్పుడు గడియారంలోని రెండు ముల్లుల మధ్య ఉండే లఘు కోణం ఎంత ఉంటుంది ?

(1) 45
(2) 36
(3) 37½
(4) 67½


**70.** Ravi walks 10 meters in front and 10 meters to the right. Then every time, turning to his left he walks 5, 15 and 15 meters respectively. How far is he now from his starting position ?

(1) 25 meters (2) 20 meters (3) 10 meters (4) 5 meters

రవి ముందుగా 10 మీటర్లు నడుస్తాడు, తరువాత కుడి వైపుకు 10 మీటర్లు నడుస్తాడు. ఆ తరువాత ప్రతిసారి ఎడమ వైపుకు తిరుగుతూ వరుసగా 5, 15, 15 మీటర్లు నడుస్తాడు. ఇప్పుడు అతను ప్రారంభ స్థానం నుండి ఎంత దూరంలో ఉన్నాడు ?

(1) 25 మీటర్లు (2) 20 మీటర్లు (3) 10 మీటర్లు (4) 5 మీటర్లు


**71.** In the given diagram, three classes of population are represented by three figures. The triangle represents the school teachers, the square represents the married persons and the circle represents the persons living in joint family.




The married persons living in joint families but not working as school teachers are represented by

(1) C (2) F (3) D (4) A

ఇచ్చిన చిత్రంలో, జనాభా యొక్క మూడు వర్గాలను మూడు ఆకారాల ద్వారా సూచించారు. త్రిభుజం పాఠశాల ఉపాధ్యాయులను, చతురస్రం వివాహితులను, మరియు వృత్తం సంయుక్త కుటుంబంలో నివసించే వ్యక్తులను సూచిస్తుంది. అయితే వివాహితులు మరియు సంయుక్త కుటుంబాల్లో నివసిస్తూ పాఠశాల ఉపాధ్యాయులుగా పనిచేయని వ్యక్తులను సూచించేది ఏది ?




(1) C (2) F (3) D (4) A

72. If you write down all the numbers from 1 to 100, then how many times do you write 5 ?

(1) 11 (2) 20 (3) 19 (4) 21

మీరు 1 నుండి 100 వరకు అన్ని సంఖ్యలను వ్రాస్తే, 5 అంకెను ఎన్ని సార్లు వ్రాస్తారు ?

(1) 11 (2) 20 (3) 19 (4) 21


73. P, Q, R, S and T are sitting around a circular table. R is to the right of P and is second to the left of S. T is not between P and S. Who is second to the left of R ?

(1) Q (2) S (3) T (4) P

P, Q, R, S మరియు T ఒక వృత్తాకార టేబులు చుట్టూ కూర్చున్నారు. 'R', 'P' కి కుడి వైపున మరియు 'S' కి ఎడమ వైపున రెండవ స్థానంలో ఉన్నారు. 'P' మరియు 'S' ల మధ్య 'T' లేరు. అయితే 'R' కి ఎడమ వైపున రెండవ స్థానంలో ఎవరు ఉన్నారు ?


(1) Q (2) S (3) T (4) P

74. How many triangles are there in the figure below ?



(1) 8 (2) 10 (3) 12 (4) 14

క్రింద యిచ్చిన చిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి ?



(1) 8 (2) 10 (3) 12 (4) 14



(A)

75. Which of the following is not a goal of sustainable development ?

(1) Eradicating poverty and hunger

(2) Promoting social inclusion

(3) Exploiting natural resources to the fullest

(4) Ensuring environmental sustainability

ఈ కింది వాటిలో ఏది స్థిరమైన అభివృద్ధి యొక్క లక్ష్యం కాదు ?

(1) పేదరికం మరియు ఆకలిని నిర్మూలించడం

(2) సామాజిక చేరికను ప్రోత్సహించడం

(3) ప్రకృతి వనరులను పూర్తిగా వినియోగించడం

(4) పర్యావరణ స్థిరత్వాన్ని నిర్ధారించడం

76. Which of the following is a sustainable practice in agriculture ?

(1) Excessive use of chemical fertilizers

(2) Crop rotation and organic farming

(3) Overuse of pesticides

(4) Monoculture farming

ఈ కింది వాటిలో ఏది వ్యవసాయంలో స్థిరమైన పద్ధతి ?

(1) రసాయన ఎరువుల మితిమీరిన వాడకం

(2) పంటమార్పిడి మరియు సేంద్రీయ వ్యవసాయం

(3) మితిమీరిన పురుగుమందుల వినియోగం

(4) మోనోకల్చర్ వ్యవసాయం

77. What does 'green economy' focus on ?

(1) Economic growth at the cost of the environment

(2) Fostering green industries and creating green jobs

(3) Promoting industrial growth at the expense of natural resources

(4) Reducing government involvement in the economy

'హరిత ఆర్థిక వ్యవస్థ' ప్రధానంగా ఈ కింది వాటిలో దేనిపై దృష్టి పెడుతుంది ?

(1) పర్యావరణాన్ని పణంగా పెట్టి ఆర్థిక వృద్ధి

(2) పర్యావరణ హిత పరిశ్రమలను ప్రోత్సహించడం మరియు ఉద్యోగాలను సృష్టించడం

(3) సహజ వనరులను పణంగా పెట్టి పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించడం

(4) ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ ప్రమేయాన్ని తగ్గించడం

78. What role does biodiversity play in sustainable development ?

(1) Increases pollution levels

(2) Supports ecosystem services such as food, water and air quality

(3) Limits food production

(4) Reduces the impact of natural disasters

స్థిరమైన అభివృద్ధిలో జీవవైవిధ్యం ఎలాంటి పాత్ర పోషిస్తుంది ?

(1) కాలుష్య స్థాయిలను పెంచడం

(2) ఆహారం, నీరు మరియు గాలి నాణ్యత వంటి వ్యవస్థ సేవలకు మద్దతు ఇవ్వడం

(3) ఆహార ఉత్పత్తిని పరిమితం చేయడం

(4) ప్రకృతి విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం

79. How does energy efficiency contribute to sustainable development ?

(1) Increases energy consumption

(2) Reduces the need for new energy sources

(3) Promotes more fossil fuel usage

(4) Increases greenhouse gas emissions

స్థిరమైన అభివృద్ధికి శక్తి సామర్థ్యం ఎలా దోహదపడుతుంది ?

(1) శక్తి వినియోగాన్ని పెంచడం ద్వారా

(2) కొత్త శక్తి వనరుల అవసరాన్ని తగ్గించడం ద్వారా

(3) మరిన్ని జీవన వనరుల వినియోగం ద్వారా

(4) గ్రీన్‌హౌస్ గ్యాస్ ఉద్గారాలు పెంచడం ద్వారా

80. What is the primary cause of global warming ?

(1) Increase in greenhouse gases

(2) Deforestation

(3) Over-population

(4) Ozone depletion

ప్రపంచ ఉష్ణోగ్రత పెరగడానికి ప్రధాన కారణం ఏమిటి ?

(1) గ్రీన్ హౌస్ గ్యాసుల పెరుగుదల

(2) అటవీ నిర్మూలన

(3) జనాభా పెరగడం

(4) ఓజోన్ క్షీణత

81. Which sector is the largest contributor to environmental pollution ?

(1) Transport (2) Agriculture

(3) Industry (4) Forestry

పర్యావరణ కాలుష్యానికి ఎక్కువగా కారణమయ్యే రంగం ఏది ?

(1) రవాణా (2) వ్యవసాయం

(3) పరిశ్రమలు (4) అరణ్యాలు

82. What is the concept of 'carbon footprint' ?

(1) The amount of carbon absorbed by plants

(2) The total amount of greenhouse gases emitted by human activities

(3) The amount of $CO_2$ released by volcanoes

(4) The amount of $CO_2$ absorbed by oceans

'కార్బన్ పాదముద్ర' అనే భావన ఈ కింది వాటిలో దేనిని సూచిస్తుంది ?

(1) మొక్కలు గ్రహించే మొత్తం కార్బన్ పరిమాణాన్ని

(2) మానవ కార్యకలాపాల ద్వారా విడుదలయ్యే గ్రీన్‌హౌస్ వాయువుల మొత్తం పరిమాణాన్ని

(3) అగ్ని పర్వతాల ద్వారా విడుదలయ్యే $CO_2$ పరిమాణాన్ని

(4) మహాసముద్రాలు గ్రహించే మొత్తం $CO_2$ పరిమాణాన్ని

83. Which of the following gases is primarily responsible for air pollution ?

(1) Oxygen ($O_2$)

(2) Nitrogen ($N_2$)

(3) Carbon monoxide (CO)

(4) Helium (He)

ఈ కింది వాటిలో వాయు కాలుష్యానికి ప్రధానంగా కారణమయ్యే వాయువు ఏది ?

(1) ఆక్సిజన్ ($O_2$)

(2) నైట్రోజన్ ($N_2$)

(3) కార్బన్ మోనాక్సైడ్ (CO)

(4) హీలియం (He)

**84.** The 1992 United Nations Conference on Environment and Development (UNCED) is commonly known as the

(1) Earth Summit

(2) Climate Summit

(3) Montreal Summit

(4) Paris Summit

1992 యునైటెడ్ నేషన్స్ పర్యావరణ మరియు అభివృద్ధి సదస్సు (UNCED) సాధారణంగా ఏ పేరుతో పిలువబడుతుంది ?

(1) ఎర్త్ సమ్మిట్

(2) వాతావరణ సదస్సు

(3) మాంట్రియల్ సదస్సు

(4) పారిస్ సదస్సు

**85.** Disaster Management means

(1) Creating disasters

(2) Reducing the impact of disasters

(3) Ignoring disasters

(4) Spreading awareness only

విపత్తు నిర్వహణ అంటే

(1) విపత్తులను సృష్టించడం

(2) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం

(3) విపత్తులను నిర్లక్ష్యం చేయడం

(4) కేవలం అవగాహన కల్పించడం

**86.** NDMA stands for

(1) National Disaster Management Authority

(2) National Defence Management Authority

(3) Natural Disaster Monitoring Agency

(4) National Damage Management Authority

NDMA యొక్క పూర్తి రూపం ఏమిటి ?

(1) జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (National Disaster Management Authority)

(2) జాతీయ రక్షణ నిర్వహణ సంస్థ (National Defence Management Authority)

(3) సహజ విపత్తు పర్యవేక్షణ సంస్థ (Natural Disaster Monitoring Agency)

(4) జాతీయ నష్టం నిర్వహణ సంస్థ (National Damage Management Authority)

**87.** Which State of India is most prone to cyclones ?

(1) Gujarat
(2) Andhra Pradesh
(3) Punjab
(4) Rajasthan

భారతదేశంలో చక్రవాతాలకు ఎక్కువగా గురయ్యే రాష్ట్రం ఏది ?

(1) గుజరాత్
(2) ఆంధ్రప్రదేశ్
(3) పంజాబ్
(4) రాజస్థాన్

**88.** The instrument used to measure earthquakes is

(1) Barometer
(2) Altimeter
(3) Seismograph
(4) Hygrometer

ఈ కింది వాటిలో భూకంపాలను కొలవడానికి ఉపయోగించే పరికరం ఏది ?

(1) వాయు పీడన మీటర్
(2) ఎత్తు కొలమానం
(3) సైస్మోగ్రాఫ్
(4) తేమ కొలమానం

**89.** Cyclones form over which type of water bodies ?

(1) Rivers
(2) Lakes
(3) Oceans
(4) Ponds

చక్రవాతాలు ఏ విధమైన నీటి సంచయాలపై ఏర్పడతాయి ?

(1) నదులు
(2) సరస్సులు
(3) సముద్రాలు
(4) కుంటలు

**90.** The Bhopal Gas Tragedy was caused by

(1) Earthquake
(2) Gas leakage
(3) Flood
(4) Terror attack

భోపాల్ గ్యాస్ దుర్ఘటన కారణం

(1) భూకంపం
(2) గ్యాస్ లీకేజీ
(3) వరద
(4) ఉగ్ర దాడి

91. The State Disaster Management Authority is headed by

(1) Chief Minister
(2) Governor
(3) District Collector
(4) Local MLA

రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ ఎవరి నాయకత్వంలో పని చేస్తుంది ?

(1) ముఖ్యమంత్రి
(2) గవర్నర్
(3) జిల్లా కలెక్టర్
(4) స్థానిక శాసనసభ్యుడు

92. Tsunamis affecting India mostly originate from which ocean ?

(1) Pacific Ocean
(2) Indian Ocean
(3) Atlantic Ocean
(4) Arctic Ocean

భారతదేశాన్ని ప్రభావితం చేసే సునామీలు ఎక్కువగా ఏ సముద్రం నుంచి వస్తాయి ?

(1) పసిఫిక్ మహాసముద్రం
(2) హిందూ మహాసముద్రం
(3) అట్లాంటిక్ మహాసముద్రం
(4) ఆర్కిటిక్ మహాసముద్రం

93. Which organization manages disaster response in India ?

(1) ISRO
(2) NDMA
(3) WHO
(4) UNESCO

భారతదేశంలో విపత్తుల ప్రతిస్పందనను నిర్వహించే సంస్థ ఏది ?

(1) ఇస్రో (ISRO)
(2) ఎన్‌డీఎంఎ (NDMA)
(3) డబ్ల్యుహెచ్ఓ (WHO)
(4) యునెస్కో (UNESCO)

94. Which disaster is measured using the Saffir-Simpson scale ?

(1) Earthquake
(2) Hurricanes
(3) Tsunami
(4) Flood

ఈ కింది వాటిలో సఫీర్-సింప్సన్ స్కేలు ఉపయోగించి కొలిచే విపత్తు ఏది ?

(1) భూకంపం
(2) హరికేన్లు
(3) సునామీ
(4) వరద

95. Which of the following is important for disaster preparedness at schools ?

(1) Conducting mock drills

(2) Ignoring evacuation plans

(3) Storing only books

(4) Closing school permanently

పాఠశాలల్లో విపత్తులకు సిద్ధత కోసం క్రింది వాటిలో ఏది ముఖ్యము ?

(1) మాక్ డ్రిల్ నిర్వహించడం

(2) ఎవాక్యుయేషన్ ప్రణాళిక లేకపోవడం

(3) కేవలం పుస్తకాలను మాత్రమే నిల్వ చేయడం

(4) పాఠశాలను శాశ్వతంగా మూసివేయడం

96. Who first explained the idea of Sustainable Development clearly in the modern world ?

(1) Mahatma Gandhi

(2) Brundtland Commission (1987)

(3) Albert Einstein

(4) United Nations in 2000

'సుస్థిర అభివృద్ధి' భావనను ఆధునిక ప్రపంచంలో తొలిసారిగా ఎవరు వివరించారు ?

(1) మహాత్మా గాంధీ

(2) బ్రంట్‌లాండ్ కమిషన్ (1987)

(3) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

(4) ఐక్యరాజ్యసమితి (2000)

97. Planting trees and reducing plastic use mainly support which pillar of sustainable development ?

(1) Economic sustainability

(2) Social sustainability

(3) Environmental sustainability

(4) Technological sustainability

చెట్లు నాటడం మరియు ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం ప్రధానంగా ఏ సుస్థిర అభివృద్ధి స్తంభాన్ని బలపరుస్తుంది ?

(1) ఆర్థిక సుస్థిరత

(2) సామాజిక సుస్థిరత

(3) పర్యావరణ సుస్థిరత

(4) సాంకేతిక సుస్థిరత

**98.** How many Sustainable Development Goals (SDGs) were adopted by the United Nations in 2015 ?

(1) 10 (2) 12

(3) 17 (4) 20

2015 లో ఐక్యరాజ్యసమితి ఎన్ని సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (SDGs) ను ఆమోదించింది ?

(1) 10 (2) 12

(3) 17 (4) 20

**99.** Which of the following global treaties focuses on protecting the ozone layer ?

(1) Montreal Protocol

(2) Kyoto Protocol

(3) Paris Agreement

(4) Stockholm Convention

కింది గ్లోబల్ ఒప్పందాలలో ఏది ఓజోన్ పొర రక్షణ పై దృష్టి పెడుతుంది ?

(1) మాంట్రియల్ ప్రోటోకాల్

(2) కియోటో ప్రోటోకాల్

(3) పారిస్ ఒప్పందం

(4) స్టాక్‌హోమ్ ఒప్పందం

**100.** Which of the following gases traps heat in the atmosphere and contributes most to the greenhouse effect ?

(1) Oxygen ($O_2$)

(2) Nitrogen ($N_2$)

(3) Carbon dioxide ($CO_2$)

(4) Argon (Ar)

కింది వాయువులలో ఏది వాతావరణంలో వేడిని బంధించి గ్రీన్‌హౌస్ ప్రభావానికి ప్రధాన కారణం అవుతుంది ?

(1) ఆక్సిజన్ ($O_2$)

(2) నైట్రోజన్ ($N_2$)

(3) కార్బన్ డై ఆక్సైడ్ ($CO_2$)

(4) ఆర్గాన్ (Ar)

**SPACE FOR ROUGH WORK**

SPACE FOR ROUGH WORK

SEAL